# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

ఆదివారం 21, సెప్టెంబర్ 2025




## ప్రైవేట్ ముసుగులో

# పక్కదారి పడుతున్న యూరియా




- ✶ ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు డీలర్ల మాయాజాలం
- ✶ అధిక ధరలకు విక్రయించి లబ్ధి పొందుతున్న ప్రైవేట్ వ్యాపారులు
- ✶ గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రే అమ్మకం

కౌటాల, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

***ఓవైపు రైతన్న రాత్రింబవళ్లు యూరియా కోసం తన చెప్పులను సైతం క్యూ లైన్‌లో పెట్టి ఎదురుచూస్తున్న రోజుల్లో ప్రైవేటు డీలర్లు మాత్రం ఇదే అదునుగా గుట్టుచప్పుడు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తూ పట్టుబడిన సంఘటన కౌటాల మండలంలోని శీర్ష గ్రామంలో వెలుగు చూసింది.***

స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శీర్ష గ్రామంలోని శ్రీ ఆంజనేయ ట్రేడర్స్, శ్రీ కొండయ్య ట్రేడర్స్ యజమానులు అల్లి తిరుపతి, మల్లేష్‌లు మంచిర్యాల జాహ్నవి ట్రేడర్స్ నుండి ప్రైవేటు డీలర్ ద్వారా చెరో 266 యూరియా బ్యాగులను తీసుకువచ్చారు. శుక్రవారం రాత్రి యూరియా లారీలు గ్రామానికి చేరుకోగా వాటిని గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రి పంచాల్సిన వెనుక అంతర్యం ఏమిటని గ్రామవాసులు వాపోతున్నారు. ఒక బస్తాకు 800 నుంచి 1000 రూపాయల (మిగతా 2లో)



# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి చర్యలు

**✻ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి**

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వం విద్య సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు, సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామస్థాయిలలో పకడ్బందీగా (మిగతా 2లో)




# క్షయ వ్యాధి నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు

**✻ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త


క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్‌లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ మిగతా 2లో..



# పెద్దపులి సంచరిస్తున్నట్లు సమాచారం

**✻ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రణయ్**

బోథ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మారుమూల గ్రామస్తులు అడవుల్లోకి వెళ్లకూడదని ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు. అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారిస్తున్నట్లు ఆయా గ్రామస్తులు ఇచ్చిన సమాచారం ప్రకారం మారుమూల గ్రామస్తులు అడవి ప్రాంతంలోకి వెళ్లకూడదని పంట పొలాల్లోకి వెళ్లే రైతులు గుంపులుగా వెళ్లాలని అలాగే సాయంత్రం అయ్యేసరికి వారి ఇళ్లలోకి చేరుకోవాలని. వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టరాదని పంట పొలాల్లో విద్యుత్ తీగలు, వలలు, విష ప్రయోగాలు, చేయరాదని పెద్దపులి, చిరుతలకు హాని తలపెట్టరాదని వన్యప్రాణుల రక్షణకు సహకరించాలని. సహకరించని వారిపై కఠిన చర్యలు తప్పవని బోథ్ ఎఫ్ఆర్ఓ ప్రణయ్ తెలిపారు.

# ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**✻ మంచిర్యాల జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి**

నస్పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద పేద ముస్లిం మహిళలకు మోపెడ్ బైక్/ ఈ బైక్, 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్ అన్నకా భరోసా మిస్కీనో కే లియే పథకం కింద అందిస్తున్న మోపెడ్ బైక్/ ఈ బైక్ కొరకు అభ్యర్థులు ఫకీర్/ దూదేకుల/ బలహీన ముస్లిం వర్గానికి చెందిన వారై ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రతా కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత చేయాలని, 21-55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని (వయసు రుజువు కొరకు ఓటర్ గుర్తింపు కార్డు/ఆధార్ కార్డు), ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే పథకం వర్తిస్తుందని, గత మిగతా 2లో..

# ప్రైవేట్ ముసుగులో పక్కదారి పడుతున్న యూరియా

(మొదటిపేజీ తరువాయి)

వరకు దండుకున్నట్లు, శనివారం ఉదయం మండల వ్యవసాయ అధికారిని ప్రేమలత దుకానుదారులకు ఫోన్ చేయగా రాత్రికి రాత్రి బస్తాలు పంపిణి చేశామని తెలపడంతో అధికారిని వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి దుకాణాలకు చేరుకొని తనిఖీ చేయగా ఆంజనేయ ట్రేడర్స్ లో 72 బస్తాల యూరియా, కొండయ్య ట్రేడర్స్ లో 46 యూరియా బ్యాగులు ఉన్నట్లు గుర్తించి ఏడిఏ మనోహర్ వివరాలను వెల్లడించారు.

వెంటనే వాటికి అమ్మకాలు నిలిపి వేస్తూ రాయడంతో అవి మిగిలిపోయాయి. నిబంధనల ప్రకారం ప్రైవేట్ దుకాణాలకు యూరియా వచ్చినప్పటికీ దాన్ని రైతులకు అందించే సమయంలో తప్పకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు ఉండాల్సి ఉండగా అసలు స్టాక్ వచ్చిన విషయం కూడా వ్యవసాయ అధికారులు చెప్పకుండా గోప్యంగా పంచడంపై పలు అనుమానాలకు దారితీస్తోంది. ప్రైవేట్ డీలర్ల పై అటు అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే దీనికి నిదర్శనం అని ప్రజలు వాపోతున్నారు. ఇంకా రైతన్న రాజు ఎప్పుడు అవుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి డీలర్లపై వెంటనే అధికారులు చర్యలు తీసుకొని దుకాణాలను సీజ్ చేసి వారిపై పిడి ఆక్ట్ కేసులు పెట్టాలని కోరుతున్నారు.



## తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు

బోథ్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని స్థానిక వేదం పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్న విద్యార్థులు రంగురంగుల పూలతో సద్దుల బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. నవదుర్గాల వేషధారణ ధరించి మహిషాసురమర్ధిని నృత్యాలు చేసి ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పచ్చిపాల సంతోష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన డి.వి సుబ్రహ్మణ్యం

మందమర్రి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎం ఎన్. రాధాకృష్ణ ఏర్పాటు చేసిన సమావేశంలో డి.వి సుబ్రహ్మణ్యం జనరల్ మేనేజర్, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్, కొత్తగూడెం ఈ నెల 30వ తేదీన పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ మరియు జి.ఎం ఆఫీస్ హెచ్ఓడిలు, శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవి విరమణ అనివార్యం అని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి జీవనం జరగాలని వారు అన్నారు. సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూశంకరయ్య, డీజీఎం వర్క్ షాప్ దూప్ సింగ్, ఎస్.ఇ ఐ.ఇ.డి కె.కిరణ్ కుమార్, డీజీఎం ఎఫ్అండ్ఎ ప్రసాద్, పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్, ఐటీ డివై మేనేజర్ రవి, మందమర్రి ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జీఎం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వేమనపల్లి, సెప్టెంబర్ 20,ప్రభాత వార్త

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మందికి గాను మంజూరైన రూ.12 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం మాజీ జెడ్పిటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ప్రజాపాలన చేస్తుందన్నారు.సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక చొరవతో నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, లింగా గౌడు, కుర్రు వెంకటేశం, ఒడిల రాజన్న, జాహిద్ అలీ, అదే శంకర్, గాలి మధు, తోకల రామచందర్, కొంపురి రమేష్, కామెర గణేష్, దందెర మహేష్, వివిధ లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ అడెల్లి పోచమ్మ గంగానీల జాతరకు భారీ బందోబస్తు

సారంగాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

సారంగాపూర్ మండల కేంద్రంలో రాబోవు అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతరను పురస్కరించుకొని శనివారం నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. కృష్ణ అడెల్లి పోచమ్మ ఆలయంలో దేవాలయ కమిటీ, ఇతర శాఖల అధికారులతో, గ్రామస్తులతో సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో, అందరి సహకారంతో జాతర ను విజయవతం చేయాలని సూచించారు. పోలీస్ శాఖ తరుపున నిర్మల్ జిల్లా జానకీ షర్మిల, ఏ ఎస్పి నిర్మల్ రాజేష్ మీనా ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలియచేసారు. ఈ నెల 27, 28వ తేదీలో అమ్మవారి ఆభరణాలు ఊరేగింపు వెళ్ళు మార్గంలో అడెల్లి నుండి దిల్వారపూర్,సంఘ్వి గ్రామల వరకు తనిఖీ నిమిత్తం సారంగాపూర్, ఎస్సై శ్రీకాంత్, దిలావర్పూర్ ఎస్సై రవీందర్ లకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో సారంగాపూర్ ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఎంపీఓ అజిత్ ఖాన్ ఇతర మండల స్థాయి అధికారులు, దేవాలయ చైర్మన్ సింగ భోజ గౌడ్, ఈవో రమేష్ ధర్మకర్తలు, మండల గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్, ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి హాజరయ్యి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ఇతర కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారుల సమన్వయంతో ప్రతి పాఠశాలలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను నిరంతరం సందర్శించి పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, పాఠశాలలో నెలకొన్న సమస్యలపై పర్యవేక్షించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు ఉప్పులేటి శ్రీనివాస్, ఆబిద్ అలీ, మధుకర్, భాగ్యలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

5 సంవత్సరాలలో టిజిఎంఎఫ్సి నుంచి ఆర్థిక సహాయం పొందలేదని అఫిడవిట్ సమర్పించాలని తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం క్రింద 50 వేల రూపాయల కొరకు అభ్యర్థులు మైనారిటీ (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) సమాజానికి చెందిన వారై ఉండాలని, అత్యంత పేద, అవసరమైన మహిళలు, వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రతా కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత చేయాలని, దివ్యాంగులకు జిల్లాలోని మొత్తం లక్ష్యాలలో 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరుగుతుందని, 2155 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని (వయసు రుజువుకు ఓటర్ గుర్తింపు కార్డు/ ఆధార్ కార్డు), ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఆర్థిక సహాయం అందించబడుతుందని, అభ్యర్థుల కనీస విద్యార్హత 5వ తరగతి ఆపైన ఉండాలని, గత 5 సంవత్సరాలలో టి జి ఎం ఎఫ్ సి నుండి ఆర్థిక సహాయం పొందలేదని స్వయంగా డిక్లరేషన్ ఇవ్వాలని తెలిపారు. వివాహితులైతే భర్త ఆధార్, అవివాహితులైతే తల్లితండ్రుల ఆధార్ తప్పనిసరిగా జత చేయాలని, దరఖాస్తుదారు, వారి ఆధారపడిన వారి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, రాయితీ ఒకసారిగా మాత్రమే ఆర్థిక సహాయం రూపంలో ఇవ్వబడుతుందని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియలో పారదర్శకత కోసం ఆన్లైన్లో tgobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా అక్టోబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, వివరాలకు 8555841417 నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## క్షయ వ్యాధి నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టిబి వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కిట్ల ద్వారా మందులతో పాటు పోషక ఆహారం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని, తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు, టి. బి. సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించాయి. ఈ కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయబృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**సారంగాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బండరేవ్ తాండలో ఉపాధ్యాయులు పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. అందులోబతుకమ్మ పండుగ గొప్పతనం గురించి తెలిపినారు. దసరా సెలవును పిల్లలు ఆనందంగా జరుపుకోవాలని, రోజుకు కొద్ది సమయాన్ని చదువు కోసం కేటాయించలని సూచించారు. తర్వాత సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు ,పాఠశాల విద్యార్థులతో కలిసి ముందస్తు బతుకమ్మ వేడుకలులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, భీమేశ్, అంగన్వాడీ టీచర్ వత్సల పాల్గొన్నారు.

**మంచిర్యాల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మాతృశ్రీ ప్లే స్కూల్‌లో ముందస్తుగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పూల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరొక్కా పూలతో విద్యార్థులు శ్రద్ధగా అలంకరించిన బతుకమ్మలు పాఠశాల ప్రాంగణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో మెరిసిపోతూ బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అనే సాంప్రదాయ గీతాలు పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక విద్యార్థుల్లో సాంస్కృృతిక విలువలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు బతుకమ్మలోని ఆచారాలు, సంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు.

**లక్ష్మణచాంద, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దసరా సెలవులలో పిల్లలు పుస్తకాలు చదువుకు సమయం కేటించాలని తల్లిదండ్రులకు తెలిపినారు. దసరా సెలవుల్లో పిల్లలు ఆనందంగా జరుపుకోవాలని. రోజుకు కొద్ది సమయాన్ని చదువు కోసం కేటాయించలని సూచించారు. బతకమ్మ పండగ మండలంలోని వివిధ పాఠశాలలో బతకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిభంబించే ఈ పూల పండగలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సవంగా విద్యార్థి విద్యార్థినులు సాంప్రదాయ వేషధారణలో మెరిసిపోతూ బతుకమ్మల చుట్టూ ఆడి పాడినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ప్రతికగ నిలుస్తుందని ప్రకృతిని ఆరాధించే వేడుకలలో విద్యార్థి సాంస్కృతి విలువలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం మండలంలోని ప్రాథమిక పాఠశాలలోని టిఎల్ఎం గా జిల్లా స్థాయి ఎన్నికైన ఎంపీపీ ఎస్ పీచర బి శ్వేత గారికి టీచర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, నిర్మల్ జిల్లా టి.ఎస్. యు.టి. ఎఫ్. అధ్యక్షులు శంకర్, ఉపాధ్యాయులు, సునీత, శ్వేత, శ్రీదేవి, విజయలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**ఇచ్చోడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల (బాలికల) లో శనివారం దసరా సెలవులు ప్రకటించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాఠశాలలో బతుకమ్మ పేర్చి సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, ఉపాధ్యాయులు విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ సంబరాలు

**రెబ్బెన, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం దసరా సెలవులు ప్రకటించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాఠశాలలో బతుకమ్మ పేర్చి సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థినులకు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**ఆసిఫాబాద్ టౌన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల (బాలురు) లో శనివారం దసరా సెలవులు ప్రకటించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో పాఠశాలలో బతుకమ్మ పేర్చి సంబరాలు చేసుకున్నారు. బతుకమ్మ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ను, ఉపాధ్యాయులు కిషన్ ,కిరణ్, ప్రేమలత, వందన తదితరులు పాల్గొన్నారు.



# మీడియాపై ఆంక్షల ఎత్తివేతతో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కలెక్టరేట్ ధర్నా ఉపసంహరణ

**- టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మీడియా పై ఆంక్షలు విధించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జే ఐజేయు) ఈనెల 22 వ తేదీ సోమవారం నాడు కలెక్టరేట్ ఎదుట ధర్నాకు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సాయంత్రం ఆసుపత్రి అధికారులు మీడియాపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయడంతో (ఆంక్షలు పత్రాలు తొలగించడంతో) టీయూడబ్ల్యూజే (ఐజేయు) ధర్నా కార్యక్రమం ఉపసంహరించుకున్నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ తెలిపారు. శనివారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఆసుపత్రి అధికారులు వ్యవహరించడంపై టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఉపసంహరించినట్లు జిల్లా జర్నలిస్టులు గమనించాలని తెలిపారు. అనేక శాఖల అధికారులు జర్నలిస్టులు సమాచారం అడిగితే నిరక్ష ్య వైఖరి అవలంబిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ స్పందించి భవిష్యత్తులో మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ సంఘం ఎల్లప్పుడూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ హన్నన్, జిల్లా నాయకుడు రాధాకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయండి

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్...**

**- మంత్రి దామోదర రాజానర్సింహాకు వినతి పత్రం**

**నేరడిగొండ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

బోథ్ నియోజకవర్గంలో గల ప్రభుత్వ ఆసుపత్రుల కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహాను శనివారం హైదరాబాద్ లో గల మంత్రి స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. స్పందించిన మంత్రి త్వరలోనే చర్చించి నియోజకవర్గంలో గల మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో కొరతగా ఉన్న వైద్యులను వైద్య సిబ్బందిని నియమించి ఆసుపత్రుల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం అందేలా చూడాలని అన్నారు. అయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



## ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి పునాది

**- తిర్యాని ఎంఈఓ అంజయ్య**

**తిర్యాని, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి పునాది అని తిర్యాని మండల విద్యాధికారి కె అంజయ్య పేర్కొన్నారు. శనివారం తిర్యాని మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన ఉపాధ్యాయులను స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాద్యాయుల కృషితోనే భవిష్యత్ తరాలు అవగాహన కలిగిన పౌరులుగా ఎదుగుతారన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యను అందించాలని ఆయన కోరారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక అయిన ,టి దత్తు మూర్తి, లావణ్య, మారుబాయి, భరత్ చంద్ర యాదవ్, ప్రశాంత్ కుమార్, మహేందర్, సిఆర్పి రాజేష్‌లను ఉపాధ్యాయులతో కలసి ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని దేగామా గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ భీమ్ రావ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి రవళి, ఏఎన్ఎం అర్చన, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఆగి ఉన్న లారీని ఢీకొని ఓ వ్యక్తి మృతి

**దిలావర్‌పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**



(ఫైల్)

ఆగిన లారీనీ ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడని ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దిలావర్‌పూర్ మండలం లోలం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (40) 19వ తేదీన రాత్రి నిర్మల్ నుండి ఇంటి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సిర్గాపూర్ వద్ద నేషనల్ జాతీయ రహదారి 41 మీద ఆగిన లారీని బైక్‌తో బలంగా ఢీకొన్నాడు. దీంతో కింద పడిపోగా తీవ్ర గాయాల పాలైన ఆ వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆలోపే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రోడ్డుపై నిరక్ష్యంగా లారీని ఆపిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని షేక్ చోటి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శనివారం తెలిపారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

జిల్లావ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిఎస్యు (ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్) రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండానే కొత్త విద్య సంవత్సరం ప్రారంభించిందని, ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆరోపించారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయాలని, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు గురుకులాలకు పక్కా బిల్డింగులు నిర్మించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్యూ రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్, నాయకులు కీర్తన్, మహేష్, నిచల్, సాయి చరణ్, అంజి, ఉమేష్, ఉదయ్, చరణ్, ఉమామహేష్, సంజీవ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కోతకు గురైన వంతెనకు మరమ్మతులు చేపట్టాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంతెనలు కోతకు గురయ్యాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలం వెంకటాపూర్ పంచాయతీ పరిధిలోని వెంకటపూర్, బలహన్పూర్ గ్రామాల మధ్యలో నిర్మించిన వంతెన కోతకు గురై ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వంతెన కోతకు గురై 20 రోజులు అవుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని, అధికారులు సందర్శించడం లేదన్నారు. ఈ వంతెన పూర్తిగా కోతకు గురైతే పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టం జరకముందే వంతెనకు మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వంతెనను సందర్శించిన వారిలో జిల్లా నాయకులు ముచ్చినేని పోషయ్య ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**బోథ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని ధన్నూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను శనివారం ఎంపిడిఓ పరిశీలించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిధులు దశల వారీగా విడుదల చేస్తున్నందున లబ్దిదారులందరు ప్రణాళిక బద్దంగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎంపిడిఓ కోరారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వంతెనలను పరిశీలించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని పంచాయతీ కార్యదర్శినీ ఆదేశించారు.





## గ్రామపంచాయతీ ముట్టడి

కెరమెరి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమంలో భాగంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముట్టడించి పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి గణేష్ కు వి హెచ్ పి ఎస్ ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు దివ్యాంగులకు 4000 నుండి 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులకు 2000 నుండి 4000 రూపాయలు పెంచుతామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కండరాలు పూర్తిగా కీణిత కలిగిన వారికి 15 వేల రూపాయలను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు తిరుసుల్ల సాయి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ మాదిగ చేయూత పెన్షన్‌దారులు పరమేశ్వర్ శంకర్ బాలాజీ బాబూరావు మైను తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాస మహోత్సవం

దహెగాం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మాత శిశు సంరక్షణతో పాటు ఆరోగ్యమైన దేశ నిర్మాణమే లక్షంగా ఏటా పోషణ్ అభియాన్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నరు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిషోరబాలికల్లో పౌష్టికహార లోపాన్ని నివారించేందుకు పోషణ మాసం నిర్వహిస్తుంటారు. ఈ నెల 18వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు కార్యక్రమాలు చేపడతారు. మండలంలో పెసరికుంట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం నిర్వహించారు. అందులో భాగంగా అంగన్వాడీలో అక్షర అబ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనసూయ, అంగన్వాడీ టీచర్ సురేఖ, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్త రజిత గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### - జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేనివని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనునిత్యం ప్రాణాలకు లెక్కచేయకుండా ప్రజల కొరకు గ్రామాలలో విధులు నిర్వర్తించే పంచాయతీ కార్మికుల సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని తెలిపారు. ఈనెల 17 నుండి 22 వరకు స్వచ్ఛతా హి సేవలో భాగంగా కార్మికులకు వైద్య పరీక్షలు ఉంటాయని తెలిపారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించి వారి సాధక బాధలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, ఎంపీఓ గోవర్ధన్, వైద్యురాలు రవీనా, వైద్య సిబ్బంది పంచాయతీ కార్మికులు ఉన్నారు.



# వర్షం వస్తే రాకపోకలు బంద్

### - వంతెన నిర్మించాలని గ్రామస్తులు వేడుకోలు

లింగాపూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



*మండలంలోని జాముల్దార గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నాగుగూడ, సిడంగూడ, సోలార్ గూడ, గ్రామస్తులు బ్రిడ్జి లేక చిన్నపాటి వర్షం వచ్చిన లో లెవెల్ వంతెన ఉన్నప్పటికీ వంతెన పై నుండి వాగు నిండుగా నిలు పారుతుంది, నిత్యవసర సరుకుల కొందామన్న వెళ్లలేని పరిస్థితి, మండల కేంద్రంలో ఏ పని ఉన్న ఆ సమయంలో వర్షం వాస్తే వెళ్లలేక పోతున్నాము. చిన్నగా వర్షం వచ్చిన రాకపోకలు బంద్ చేయక తప్పడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెలి వైద్యం చేయలేకపోతున్నాం. సంబంధిత అధికారులు త్వరగా స్పందించి వంతెన మంజూరు చేయించి నిర్మించాలని గ్రామస్తులు కుర్సెంగ, ఈశ్వర్ పటేల్, కర్సెంగా, తిరుపతి, సిడం రాజేశ్వర్, కనక శ్యామ్ రావు తదితరులు వేడుకుంటున్నారు.*

## తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా కమిటీ నియామకం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన రెవెల్లి వెంకటేష్‌ను జిల్లా అధ్యక్షులు తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ నియమించడం జరిగింది. అనంతరం రేవల్లి వెంకటేష్ మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల సంక్షేమం మరియు వారి హక్కుల పోరాటానికి మేము ముందుంటామని, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా జిల్లాలో తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ సమస్యలు పరిష్కార దిశగా పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.



## విపత్తులపై అవగాహన కలిగి ఉండాలి

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

అవగాహన ఉంటే ఎలాంటి ప్రమాదాలనైనా ఎదుర్కోవచ్చని నేషనల్ డిసార్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీఆర్ఎఫ్) ఇన్‌స్పెక్టర్ జితేందర్ సింగ్ అన్నారు. శనివారం దిలావర్‌పూర్ మండలం కాలువ గ్రామంలో విపత్తులపై విద్యార్థులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాలు, వరదలు ఇతర ప్రకృతి విపత్తులులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ కు మంటలు అంటుకున్నప్పుడు ఏ విధంగా మంటలు ఆర్పాలి, అనంతరం ఫైర్ స్టేషన్ కు సమాచారం ఎలా ఇవ్వాలి అనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డిప్యూటీ తాసిల్దార్ రమేష్, ఎంపీఓ గోవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మమత, జిపిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంగనీళ్ల జాతర గోడపత్రాల ఆవిష్కరణ

సారంగాపూర్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి మహా పోచమ్మ గంగ నీళ్ల జాతర ఈనెల 27, 28 తేదీలలో జరగనుంది. జాతరకు సంబంధించిన గోడ పత్రాలు, ఆహ్వాన పత్రికలు శనివారం రోజున దేవస్థాన ఆవరణలో విడుదల చేశారు. ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్ మాట్లాడుతూ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు ఇన్చార్జి ఈవో బి. రమేష్ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అన్నారు. శనివారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని చైతన్య మహిళా సమైక్య కార్యాలయంలో మహిళలకు సమావేశం నిర్వహించారు. ఇందులో గ్రామ సంఘాల పనితీరు పుస్తక నిర్వాహణ బ్యాంకు లింకేజీ వంటి విషయాలపై చర్చించారు. కిశోర బాలికల దివ్యాంగుల వృద్ధాప్య సంఘాల ఏర్పాటు చేయాలని వారికి చేయూత అందించాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మహిళలకు ఆరోగ్యం, పోషణ, సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్మెంట్, ఆరోగ్యం, అడాలసెంట్ వంటి విషయాలపై అవగాహన కల్పించి, మానవహారంతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణా, ఏపీఎం బోస్, ఏపీవో దివ్య, ఏపిఎం రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ రమణ, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి తరలించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి తరలించాలని శనివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో డిఎం సర్వర్‌కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని చెత్త, జంతు కళేబరాలను మునిసిపల్ సిబ్బంది తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రహరీ గోడ ప్రక్కనే వేయడంతో విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్‌లో ఉండే విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని, అదేవిధంగా ప్రక్కనే ఉన్న మైసమ్మ ఆలయంకు వెళ్లే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డ్‌ను వేరే చోటికి తరలించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పొలంపల్లి గణపతి, నాయకులు జక్కయ్య, తిరుపతి, సురేష్, సదాశివ్, రాజేంద్రప్రసాద్, శంకర్, వెంకన్న, వినోద్, శ్రీను, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

